నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం జాడిజమాల్‌పూర్ గ్రామంలో రైతుమిత్ర గణేష్ మండలి వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్లు గిర్దవర్ గంగారెడ్డి, గింజుపల్లి శరత్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, వైస్ చైర్మన్ సాలురా షకీల్, సాలురా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగినేని నరేంద్రబాబు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు దాసరి అంతయ్య, భవానిపేట్ సర్పంచ్ పల్లంపాటి కృష్ణ ప్రసాద్, బోధన్ మండల యువజన ప్రధాన కార్యదర్శి షేక్ మజార్ అలీ, కమిటీ సభ్యులు గురు బ్రహ్మాచారి, కే గంగాధర్, సంపత్, వైట్ల శ్రీనివాస్‌రావు, నరేష్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌ను కామారెడ్డి జిల్లా ఎస్పీ బి.శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. బాన్సువాడ సిఐ మురళితో కలిసి స్టేషన్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ప్రధానంగా నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. వీరి వెంట ఎస్ఐ, ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



ఫీవర్ ఫియర్

ప్రబలుతున్న వైరల్ జ్వరాలు

- ప్రతి ఇంట్లోనూ బాధితులు
- ఈ నెల 21వరకే 149 డెంగ్యూ కేసులు నమోదు
- దోమలు, ఈగలు స్వైరవిహారమే కారణం
- జాగ్రత్తగా ఉంటాలంటున్న వైద్యులు

నిజామాబాద్ జిల్లాకు ఫీవర్ భయం పట్టుకుంది. వైరల్ జ్వరాలు ప్రబలడంతో బాధితులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు 149 డెంగ్యూ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో వైరల్ జ్వరాలు ప్రబలడంతో ప్రతి ఇంట్లోనూ జ్వర బాధితులు ఉంటున్నారు. తెరపివ్వని వర్షం, కలుషితమైన నీరు, దోమలు, ఈగల స్వైర విహారంతో జిల్లాలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. - నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పెరుగుతున్న కేసులు..

జూన్, జూలై, ఆగస్టులో 4340 మందికి టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించగా 207 మందికి టైఫాయిడ్ ఉన్నట్టు తేలింది. టైఫాయిడ్ కేసులు ప్రతి నెలలో పెరుగుతూ వస్తున్నాయి. జూన్‌లో 32మందికి, జూలైలో 75మందికి, ఆగస్టులో 100 మందికి టైఫాయిడ్ పాజిటివ్ వచ్చింది. ఇక డెంగ్యూ వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహించగా జూన్‌లో 5గురికి, జూలైలో 13మందికి, ఆగస్టులో 79 మందికి, సెప్టెంబర్ మాసంలో (ఈనెల 21నాటికి) 149 డెంగ్యూ పాజిటివ్ తేలింది. జ్వరంతో బాధపడుతూ కేవలం పరీక్షలు చేసుకున్న వారికే ఒక్క నెలలోపే 149 మందికి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. జ్వరంతో బాధపడుతూ పరీక్షలు చేయించుకోని వారు ఎంతమంది ఉంటారో అర్థం చేసుకోవచ్చు.

ఎక్కడి మురికి అక్కడే..

'జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని అటు ప్రజాప్రతినిధులు, ప్రజల సమస్యలు తీరుస్తున్నామని ఇటు అధికారులు చెబుతున్నా.. నిజామాబాద్ పట్టణంలో మాత్రం ఎక్కడి మురికి అక్కడే ఉంటుంది. తద్వారా వైరల్ ఫీవర్లు ప్రబలి ప్రజలు జ్వర బాధితులవుతున్నారు. అందుకు నిదర్శనం ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. తీవ్ర జ్వరం వచ్చిందంటే వైద్యుల సూచన మేరకు ఆస్పత్రిలో ఉండాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలోనూ రూమ్‌లో ఖాళీగా ఉంటడం లేదు. అలాగే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వైరల్ ఫీవర్ వంటి వ్యాధులతో ప్రైవేట్ ఆస్పత్రిలన్నీ కిక్కిరిసిపోతున్నాయి.

ఆస్పత్రులు నిండుతున్నాయి..

ఇప్పటివరకు నిజామాబాద్ నగరంలో ఉన్న వందల సంఖ్యలో ప్రైవేటు ఆసుపత్రులలో ఆసుపత్రికి సుమారు 20 నుంచి 30 వరకు ఉన్న బెడ్‌ల సంఖ్యలో ఉన్న ప్రతి ఒక్క ఆసుపత్రిలోనూ మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్‌లతోనే ఎక్కువ మొత్తంలో నిండిపోతున్నాయని ప్రయివేటు వైద్య నిపుణులు చెప్తున్నారు. దీనంతటికి కారణం వాతావరణ కాలుష్యం, మురికి నీరు నిలువ ఉండటమేనని అంటున్నారు. నగరంలో ఏ కాలనీలో చూసినా మురిగు నీరు దర్శనమిస్తోంది. నీటి పైనుండి తీసిన చెత్త ఎక్కడిది అక్కడే ఉంచడంతో దోమలు, ఈగలు స్వైరవిహారం విపరీతంగా పెరిగిపోయింది. నగరంలో ఏ ఒక్క కాలనీలోనూ, ఏ ఒక్క డివిజన్‌లోనూ ఇప్పటివరకు మున్సిపల్ శాఖ ఫాగ్ చేసిన దాఖలాలు లేవు. నిత్యం చెత్త సేకరణ అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ ఫాగింగ్ చేయకపోవడంతో మురికి నీరు దోమలు విపరీతంగా పెరగడంతో జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆసుపత్రులలో రోగులను ఆసుపత్రిలలో బెడ్‌లు సరిపోక 4, 5రోజులకే రోగులను డిశ్చార్జ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది అంటే రోగుల తాకిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జాగ్రత్త వహించాలి



ముఖ్యంగా అందరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఫ్లూ వ్యాక్సిన్ వేయడం మంచిది. నిల్వ ఉన్న నీటిలో దోమలు, ఈగలు ఉండటం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రావచ్చు. వాతావరణం సరిగా లేనందున ప్రస్తుతం ఫ్లూ ఎక్కువగా సోకే అవకాశం ఉంది. మాస్క్ వాడడం మంచిది. నిమోనియా కూడా సోకే అవకాశం ఉంది. అందుకు జాగ్రత్త వహించాలి. ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవడం ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులలో చాలా అవసరం. పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు పారాసెటమాల్ మందుతో పాటు ఓఆర్ఎస్‌ను కూడా పిల్లలకు అందించడం అవసరం.

- డాక్టర్ ఎర్ర శరత్ చంద్ర, చిన్న పిల్లల వైద్య నిపుణులు

ప్రతి గ్రామానికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే హనుమంతు షిండే



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-మద్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలో గల లింబూర్, ఈలేగావ్, మదన్‌హిప్పర్గ గ్రామాల్లో రూ.10 కోట్ల 15లక్షల నిధులతో రోడ్ల నిర్మాణం, వంతెనల నిర్మాణం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు సిండే ఆదివారం విస్తృతంగా పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణానికి వంతెనల నిర్మాణానికి, అలాగే ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలోని లింబూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల లింబూర్ వాడి గ్రామానికి బీటీ రోడ్డు మధ్యలో వాగుపైన వంతెన నిర్మాణానికి మూడు కోట్ల నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా లింబూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఇలేగావ్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఒక కోటి 80 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా డోంగ్లి నుండి మదన్ హిప్పర్గా వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. మదన్‌హిప్పర్గ గ్రామం సమీపంలో గల వాగు పైన వంతెన నిర్మాణం కోసం మూడు కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేయించి దాని నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. మదన్‌హిప్పర్గ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో రోడ్ల నిర్మాణాలకు అడిగినన్ని నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల కోసం మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రాబోయే ఒకటి రెండు సంవత్సరాల కాలంలో అన్ని రకాల అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్, లింబూర్ గ్రామ సర్పంచ్ మధుకర్ పటేల్, వైస్ ఎంపీపీ జైపాల్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి దాత విఠ్ఠలావు పటేల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, డోంగ్లి మండల పార్టీ అధ్యక్షులు శశాంక్ పాటిల్, యూత్ మండలాధ్యక్షులు సుధాకర్ పటేల్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ దిగంబర్, మదన్‌హిప్పర్గ సర్పంచ్ రాజు పటేల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు గఫర్, మోఘ సర్పంచ్ సూర్యకాంత్ పటేల్, ఇలేగావ్ గ్రామ సర్పంచ్ అమిదాబి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు చాంద్ పాటిల్, అశోక్ పటేల్, బాబు పటేల్, జెడ్పీటీసి కుటుంబ సభ్యులు కథలయ్య, పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్, గైక్వాడ్ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలి

- గ్రూపు 1 ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం
- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిరసన తెలుపుతున్న నాయకులు

టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గ్రూపు 1 ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెవులలో పూలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ తప్పిదాలు జరుగుతున్నాయన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఒకసారి పేపర్ లీకేజీ వలన, రాష్ట్రంలో రెండవ సారీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చిందని, మళ్ళీ నిర్వహించిన పరీక్షలో ఓఎంఆర్ షీట్స్‌పై అభ్యర్థి హాల్ టికెట్ నెంబర్ వేయకుండా, బయోమెట్రిక్ తీసుకోకుండా పరీక్షలు నిర్వహించారని, దీనివల్ల అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారని, ఫలితంగా మళ్లీ రద్దు చేశారని అన్నారు. టీఎస్పీఎస్సీ వైఫల్యం కారణంగా అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మొత్తం ప్రక్షాళన చెయ్యాలని కోరారు. ప్రస్తుతం ఉన్న టిఎస్పిఎస్సి చైర్మన్‌ని, సభ్యులను తొలగించి, కొత్త చైర్మన్, సభ్యులను నియమించాలని కోరారు. నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో టిఎస్‌పిఎస్‌సి నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్, నాయకులు శివ, సంతోష్, రాము, గ్రూప్-1 అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై నిర్బంధాన్ని ఆపాలి

- సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపాలి
- సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలి
- వామపక్షాలు కార్మిక, ఉద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్




మాట్లాడుతున్న నూర్జహాన్

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపైన ప్రభుత్వం నిర్బంధాన్ని తక్షణమే ఆపాలని, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని వామపక్షాల కార్మిక ఉద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లాలో అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారని, 1926 చట్టం ప్రకారం 14 రోజుల ముందే ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారని తెలిపారు. చట్టబద్ధంగా, న్యాయంగా, శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని చెప్పారు. బెదిరింపులకు పాల్పడుతున్నదన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నదని వివరించారు. సమ్మెలో ఉన్న సంఘాలను చర్చలకు పిలవకుండా అప్రజాస్వామిక వైఖరితో ప్రభు త్వం ముందుకు పోతున్నదని, సమ్మెపైన ప్రభుత్వం నిర్బందాన్ని తక్షణమే ఆపాలని, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. గత 45 సంవత్సరాలకు పైగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఇ.ఎస్.ఐ., ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించ లేదని, దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని తెలిపారు. మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాయని చెప్పారు. తమిళనాడు, కర్నాటకలో హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్, వెల్ఫేర్ బోర్డు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని, కర్నాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని అన్నారు. అంగన్‌వాడీల సమ్మె ప్రారంభమై నేటికి 14 రోజులు అవుతున్నా ప్రారంభం నుండి కూడా ప్రభుత్వం సమ్మె పరిష్కారం కోసం ఆలోచించడం లేదని, నిర్బందంతో పాటు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నదని, సమ్మెలో వున్న సంఘాలను కాకుండా పోరాటంలో లేని సంఘాలను 12న హైదరాబాద్ ఐసిడిఎస్ మంత్రి చర్చలు జరిపారని తెలిపారు. ఈ చర్చల్లో కూడా అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేయకపోగా కేవలం చనిపోతే మట్టిఖర్చులు నిర్ణయం చేసిందన్నారు. చావులో కూడా టీచర్లకు, హెల్పర్లకు వ్యత్యాసం చూపించిందని తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వం తక్షణమే ఆపాలని, సమ్మెలో ఉన్న సంఘాలను పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వామపక్ష నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రమేష్‌బాబు, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కంజరి భూమయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నర్సింగ్ రావు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సుధాకర్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వరదయ్య, టెన్నెనర్ సంగం రాష్ట్ర నాయకులు రామ్మోహన్‌రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శిర్ప లింగం, రైతు సంఘం జిల్లా నాయకులు దేవేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు సరిరారు.. మరెవరు

- క్రమశిక్షణకు మారుపేరు బీఆర్ఎస్
- డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్



ఇంటి పత్రాలను అందజేస్తున్న మంత్రి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజా నాయకుడిగా ముందుకెళుతున్న సీఎం కేసీఆర్‌కు దేశంలో మరెవరు సాటిరారని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించాలని సంకల్పంతో చేపట్టిన సీఎం కేసీఆర్ గొప్ప వ్యక్తిగా నిలుస్తున్నాడన్నారు. ఇలాంటి పథకం బీజేపీ అధికారంలో ఉన్న 18 రాష్ట్రాలు, కాంగ్రెస్ అధికారంలో ఉన్న 4 రాష్ట్రాలలో మరెక్కడా లేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూములు నిర్మించి అర్హులను గుర్తించి పారదర్శకంగా అందజేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే 17 కోట్లతో భీంగల్ పట్టణ కేంద్రంలో 276 మంది లబ్దిదారులకు ఇండ్లను అందజేస్తున్నామన్నారు. అర్హులను గుర్తించడంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రెవెన్యూ అధికారులు చేసిన సేవలు అమోఘం అన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా క్రమశిక్షణతో అధికారులకు అండగా నిలిచారన్నారు. ఇల్లు రానివారు బాధపడకూడదని గృహలక్ష్మి ద్వారా మరో 166 మంది ని గుర్తించామని వారికి 3 లక్షల రూపాయల చొప్పున సాయం అందజేస్తామన్నారు. మిగతా వారికి మళ్లీ చేపట్టే కార్యక్రమం ద్వారా డబుల్ బెడ్ రూమ్‌లు అందిస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు రాని వారి వద్దకు వెళ్లి రాజకీయ లబ్ది పొందేందుకు కల్లబొల్లి మాటలు చెప్తారని అలాంటి వాటిని నమ్మకూడదని మంత్రి తెలిపారు. కెసిఆర్ ఇస్తున్న ఫలాలని డబుల్ ఇస్తామని చెప్పి మీ వద్దకు వస్తారని అలాంటి వారి మాటలు తప్ప చేతలు ఉండవన్నారు. అనంతరం లబ్దిదారులకు ఇంటి పత్రాలను అందజేశారు. అంతకుముందు బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో డిసివో సింహాచలం, ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, వైద్య ఆరోగ్య సంక్షేమ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, జెడ్పీటిసి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, పార్టీ మండల పట్టణ, అధ్యక్షులు నరసయ్య, మల్లెల లక్ష్మణ్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు పోచారం రాక

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలోని కొడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పాల్గొంటారని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏజాస్ ఖాన్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. వారంతా బాన్సువాడ పట్టణంలోని డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు.

యాదవ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్ భూమి పూజ ఆదివారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సుమారు రూ. 8 లక్షలు యాదవ సంఘానికి మంజూరు చేసినందుకు యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మినారాయణ, లక్ష్మన్, దర్గళ సాయిలు, యాదవ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న సర్పంచ్

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని గుండారం గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం అందజేశారు. కుల సంఘ సభ్యులు తమ సొంత స్థలంలో భవన నిర్మాణం చేసుకుంటామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి కోరారు. ఈ మేరకు ఆయన నిధులనుండి కేటాయిస్తూ ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మీ నరసయ్య , మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

నిండా ముంచిన నకిలీ విత్తనాలు

- పెట్టుబడీ రాని వైనం
- పట్టించుకోని అధికారులు
- తీవ్రంగా నష్టపోయిన రైతులు

నవతెలంగాణ-ఆర్మూర్

అన్నంపెట్టే రైతన్నలు అడుగడుగునా నష్టాల్లో మునిగిపోతున్నారు. జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లోని అనేక గ్రామాల్లో నకిలీ సోయా, మొక్కజొన్న విత్తనాలతో నష్టాల పాలయ్యారు. మండలంలోని పిప్రి, అందాపూర్, మంతిని, బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్పులూరు, చౌటుపల్లి, హసకొత్తూరు తదితర గ్రామాల రైతులు నకిలీ విత్తనాలు వేసి నిండా మునిగారు. ఇటీవల అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపి కె ఎస్ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

రైతులు కొనుగోలు చేసిన కరిష్మా, బాహుబలి, అంకుర్, వైగ్రో 11,

శుభం ,బేసర తదితర వెరైటీల వల్ల నష్టాలు జరిగినట్టు ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లారు.

జిల్లాలో 50,112 ఎకరాలలో సోయా పంట..

జిల్లాలోని 26 మండలాల్లో 50 ,112 ఎకరాలలో సోయా పంట సాగు చేశారు. సోయాపంటతో నాలుగు పైసలు పోగు చేసుకుందామని రైతులు ఎంతో ఆశతో సాగు చేశారు. విత్తనం వేయడానికి , భూమి చదును చేయడానికి ..2400, ఎకరానికి విత్తనం 27 కిలోల సంచులు రెండిటికి 8,800, విత్తనాలు నాటడానికి రెండు బ్యాగులు 2,200 అడుగు మందు రెండు సంచులకు 2940, గడ్డి మందుకు స్ప్రే చేయడానికి1200, కలుపు తీయడానికి కూలీలకు 2000, కాండం తొలిచే పురుగు మందుకు2,400, మందు కొట్టే కూలీకి 600, కటింగ్ మిషన్ ఖర్చు సవాయి కూలీ 2500, ఎండబెట్టడానికి వారం రోజుల నిమిత్తం 450, భూమిలో లగు వేయడానికి 1100 రైతు పెట్టుబడి పెట్టాడు.

ఈ విత్తన కంపెనీలే కాకుండా మరికొన్ని కంపెనీలవారు దిగుబడి బాగా వస్తుందని రైతులకు తమ ఏజెంట్ల ద్వారా విత్తనాలు సరఫరా చేశారు. కనీస రసీదులు ఇవ్వకుండా నగదు కాజేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఇందుకు ఆకర్షనీయంగా ప్యాకేజీలు కల్పిస్తు సోయా ఒక ఎకరానా 12 క్వింటాళ్ల నుండి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులకు చెప్పి మోసం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ సోయా విత్తనాలే.

గడువు ముగిసిన మందుతో మోసపోయిన కౌలు రైతు.

గడువు ముగిసిన మందును రైతుకు ఇవ్వడంతో పంటకు రెండు లక్షల పెట్టుబడులు పెట్టి నష్టపోయిన ఘటన గురువారం వెలుగు చూసింది. రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన కోనేరు సాయిలు అనే రైతు అదే గ్రామానికి చెందిన రైతు వద్ద 8.30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేస్తున్నాడు. పంటలో పెరిగిన గడ్డిని తొలగించేందుకు పెస్టిసైడ్ దుకాణంలో పిచికారి మందులను కొనుగోలు చేసి పలుమార్లు పిచికారి చేయించాడు. దీంతో పంట పూర్తిగా ఎండిపోవడంతో లబోదిబోమన్నాడు. స్థానిక నాయకులతో వ్యాపారి వద్దకు వెళ్లగా గడువుతేదీ అయిపోయిన మందులు విక్రయించినట్లు గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులను ఆశ్రయించాడు.

రెండేళ్లనుంచి నుండి రైతన్నలు అతలాకుతలం..

2021 సెప్టెంబర్ నెలలో వరదలు రాగా సంవత్సరం తిరగక ముందే గత సంవత్సరం 10 నెలల వ్యవధిలోనే వరదలు వచ్చి రైతులను అతలాకుతలం చేశాయి. మొక్కజొన్న, సోయా, పసుపు పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లింది. గత సంవత్సరం వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్, పడగల్, మోతే, కుకునూర్, జాన్కంపేట్, వెంకటాపూర్, కోమన్ పల్లి, వాడి, కొత్తపల్లి తదితర గ్రామాలలో సుమారుగా మూడు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారు భారీ వర్షాలతో భూమి తడిగామారి మొక్కజొన్న పంట నష్టపోయారు. డివిజన్ పరిధిలో...

డివిజన్ పరిధిలో23,069 ఎకరాల్లో సోయా సాగు చేయగా నకిలీ విత్తనాల మూలంగా ఒక ఎకరానికి 12 నుండి 13 క్వింటాళ్లు రావలసిన చోట కేవలం ఒకటి రెండు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుంది. ప్రస్తుతం సోయా మార్కెట్ ధర ప్రకారంగా క్వింటాలుకు 4500 చొప్పున చెల్లిస్తున్నారు. ఎకరానికి 19,2 9 1 రూపాయల నష్టం చొప్పున డివిజన్లోని 23,0 6 9 ఎకరాల్లో నష్టం వాటిలింది. పెట్టుబడి మొత్తం నష్టపోయారు.

జిల్లాలో 35వేల ఎకరాల్లో మొక్కజొన్న

ఈ సీజన్లో దాదాపుగా 35 వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. పసుపులో అంతర పంటగా మొక్కజొన్నను ఎక్కువగా సాగుచేసిన రైతులు కోత దశకు రాగా మక్కలు మొలకెత్తలేదని గుర్తించి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మొక్కజొన్న పంటకు కంకి పెరిగినప్పటికీ మక్కలు మాత్రం రాలేదు. దీనికి నకిలీ విత్తనాల బెడదనే కారణం అని రైతులు ఆరోపిస్తున్నారు.. బాల్కొండ, ఆర్మూర్, నందిపేట్, ఆలూరు, ముప్కాల్, మెండోరా, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, జక్రాన్‌పల్లి తదితర మండలాలలో మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేశారు. జిల్లాలో దాదాపు ఐదు ఎకరాలలో మొక్కజొన్న పంటకు నకిలీ విత్తనాలతో నష్టం వాటిల్లింది. నకిలీ విత్తనాలను వాటిని సరఫరా చేసిన వ్యాపారులను వ్యవసాయ అధికారులు గుర్తించక పోవడంతో రైతన్నలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.



నకిలీ విత్తనాలపై కఠినంగా వ్యవహరిస్తాం

రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోకూడదని ఉద్దేశంతో అన్ని విత్తన దుకాణాలలో తనిఖీలు చేపడుతున్నాం. నకిలీ విత్తనాలను విక్రయించినట్లు మా దృష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతాం.

హరికృష్ణ, వ్యవసాయ అధికారి, ఆర్మూర్

రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

నకిలీ విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి. పంటలను గాలికి వదిలేసిన సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకొని యాసంగి, ఖరీఫ్ సీజన్లో భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి. పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి.

వి ప్రభాకర్, ఏఐపికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్



బీఆర్ఎస్‌ది తొమ్మిదిన్నర ఏళ్లుగా అవినీతి పాలన



మాట్లాడుతున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-మెండోర

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకోసం 5లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. మండలంలో పోచంపాడ్, నెహ్రూ నగర్ గ్రామాలలో పల్లె పల్లెకు గడప గడపకు కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ పూర్వం కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇప్పుడు చేయబోయే ఆరు రకాల హామీలను అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి తొమ్మిదిన్నరేళ్ళలో బీఆర్ఎస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు రకాల గ్యారెంటీలను ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల సహాయం అందిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ప్రతిభ

పరుగుపందెంలో సిల్వర్ మెడల్ అందుకున్న అనన్య యాదవ్



సిల్వర్ మెడల్ అందుకున్న అనన్య యాదవ్

నవతెలంగాణ - ముప్కాల్

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్-2023 పోటీలను నిర్వహించారు. 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలుకు చెందిన ముక్కపల్లి అనన్య యాదవ్ ద్వితీయ స్థానంలో నిలిచి (సిల్వర్ మెడల్) ను సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, డైరెక్టర్ నర్సయ్యలు తెలిపారు. ఆదివారం నాగారం స్టేడియంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మెడల్స్ అందుకోవడం జరిగిందన్నారు. సిల్వర్ మెడల్ సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన అనన్య యాదవ్‌ను పాఠశాల బృందం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, డైరెక్టర్ నర్సయ్య వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, పాఠశాల బృందం రాజేందర్, స్వప్న, స్నేహ, ఫాసివొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో 32 క్వింటాళ్ల 50 కిలోల బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రము లోని వివిధ గణేష్ మండపాల్లో అన్నధానాల కోసం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అధ్వర్యంలో వారి చేతుల మీదుగా 32 క్వింటాళ్ల 50కిలోల బియ్యం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్న దానం మిన్న అని భావించి ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు, యువకులు మంచి మార్గంలో పయణించాలని ఆకాంక్షించారు. నియోజవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్, వైస్ ఎంపీపీ బోజకళ చిన్నారెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, ఎంపీటీసీ లక్ష్మి మల్లేష్, సొసైటీ ఛైర్మెన్ ఇస్సపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు రెగుళ్ల రజనీకాంత్, మోతె శ్రీనివాస్ జై భీమ్ యూత్ సభ్యులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు..

అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అధ్యాపకుల దీక్షకు మద్దతు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రంలో ఉన్న 12 యూనివర్సిటీ లకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని సాధన దీక్ష వద్దకు తెలంగాణ యూనివర్సిటీ ఎస్ఎస్ యుఐ కమిటీ అధ్వర్యంలో ఆదివారం సంఘీభావం తెలిపారు. గత 20 రోజులుగా నిరవాదికంగా ఈ సాధన దీక్షను కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 16 ప్రకారం యుజీసి,ఎఐసిటిఎ రూల్స్ పెట్టిందో, అందులోకి కాంట్రాక్ట్ అధ్యాపకులు కూడా వస్తారని వివరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 12 రకాల యూనివర్సిటీలో ఉన్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేసే విధంగా చూడాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ నాయకులు విజయ్, అనిల్,రాజేందర్, శివకుమార్,మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అధ్యాపకులు దత్తహరి, శ్రీనివాస్, కిరణ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండళ్ల వద్ద అన్నదానాలు



ఆర్మూర్‌లో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ- విలేకరులు

నవీపేట్: మండల కేంద్రంలోని ఓడ్ కుల సంఘం శ్రీ కానుసతి గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపతి మహా యజ్ఞాన్ని ఆదివారం నిర్వహించారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో వేద పురోహితులు రామలింగం ఆర్య యజ్ఞం, సత్సంగం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సభ్యులు మరియు అభ్యుదయ గ్రామీణ వికాస సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ :వినాయక నవరాత్రులను పురస్కరించుకొని నిజాంబాద్ నగరంలో గణనాథుడికి లక్ష పుష్పార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. నగరంలోని పెద్ద బజారులో గల వైశ్యరత్న గణేష్ మండలి లో అంగరంగ వైభవంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వైశ్యరత్న గణేష్ మండలి శతాబ్ది ఉత్సవాలు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష పుష్పార్చన కార్యక్రమంలో చెన్న వసంత చెన్న వివేకానంద దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వైశ్య రత్న గణేష్ మండలిలో నేడు ప్రసాద్ పార్టీ నిర్వహిస్తు న్నట్లు అధ్యక్షులు చందూరు ధర్మేందర్ గుప్తా తెలిపారు. ఉత్సవాల్లో సహకరించిన దాతలను గౌరవించడం ఇక్కడి విశిష్టత అని అన్నారు. ప్రసాద్ పార్టీ ఏర్పాటు చేసి సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు దాత లను స్వాగతించి వారికి ప్రసాదం అందించి సత్కరించడం ప్రతిఏటా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు, స్వర్ణోత్సవాల సందర్భంగా తమ తాత చందూరు దమ్మయ్య అప్పట్లో గణేష్ మండలిలో 1980లో బంగారు పూతతో కూడిన నాణెలను తయారు చేసి దాతలకు అందించారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు చందూరు ధర్మేందర్ గుప్తా , ఉత్సవ కన్వీనర్ మారా వారి కృష్ణ, కోశాధికారి వీరమల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో ఎక్కువ రకం పుష్పములు తెచ్చిన వారికి ఎక్కువ సంఖ్యలో పుష్పములు తెచ్చిన వారికి బహుమతి ప్రధానం చేశారు.



కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి :మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని వినాయక మండపం వద్ద న్యూ స్టార్ యూత్ అధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ముందు మండపంలో సర్పంచ్ సక్కరం అశోక్ వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, నాయకులు చిరంజీవి, గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, యూత్ అధ్యక్షులు బందెల్ రాజు, నెల్ల రమేష్, ప్రశాంత్, న్యూ స్టార్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : వినాయకుడు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో హౌసింగ్ బోర్డ్ నందు గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్‌లో అన్నదానం, ప్రత్యేక పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కింగ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితపవన్, కౌన్సిలర్ లింబాద్రి వరలక్ష్మి, హనుమాన్ టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు, గణేష్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్:నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మమ్మదేవి నగర్ రైసింగ్ గణేష్ మండలి, శ్రీభజరంగ్ గణేస్ మండలిని సందర్శించి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త పాల్గొన్ని పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించారు.మమ్మ దేవి నగర్ రైసింగ్ గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. ఇంద్ర పూర్, నాగారంలోని ఒడ్డెర యువజన గణేష్ మండలిని 300 క్వార్టర్స్‌లోని గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు. పృథ్వి వసంత్ ప్రెస్టీజ్ పార్క్ గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. అపార్ట్మెంట్ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :పట్టణంలోని పెద్ద బజార్ యందు 1962లో స్థాపించి 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో శాంతినికేతన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతి సంవత్సరం లాగా భారీ ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ అసోసియేషన్ సభ్యులు కర్తన్ ధర్మేందర్, పడాల్ అమర్, బారడ్ గణేష్, విశాల్, సతీష్, బారడ్ కిషోర్, శ్రీనివాస్, బారడ్ రమేష్, వినోద్, బారడ్ కిరణ్, చరణ్, రవి కిరణ్, మనోరాజ్, శైలేందర్, క్రాంతి, ముఖేష్, శ్రీకర్, శివ, కార్తీక్, గంగా మోహన్, విజయ్, ఆషిత్, వినయ్, వినీత్, వరుణ్, శాంతినికేతన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

గ్రీన్ బడ్జెట్‌తో మరో అవినీతికి యత్నిస్తున్నారు..

బీజేపీ నాయకులు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేడు నిర్వహించబోయే మున్సిపాలిటీ సాధారణ సమావేశం అవినీతి అక్రమాలతో కూడిన 18 అంశాలతో ప్రధానంగా మొక్కల పేరున గ్రీన్ బడ్జెట్ పేరు పెట్టి మరో అవినీతికి తెర లేపడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆదివారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు సిబ్బందికి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టే తీర్మాన కాపీ తో పాటు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు రెడ్డి మాట్లాడుతూ.. నేడు నిర్వహించబోయే మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో 18 అంశాలతో కూడినటువంటి ఎజెండాను పెట్టబోతున్నారని, ప్రధానంగా మొక్కల పేరున పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు తెర లేపడం జరుగుతుందని తెలిపారు. గ్రీన్ బడ్జెట్ అనే పేరు పెట్టి దాదాపు 25 లక్షల రూపాయల స్కామ్ జరగబోతుందని అన్నారు. మార్కెట్ కమిటీలో ఉన్న 3వేల మొక్కలు విషయం అడగడంతో ఆ మొక్కలను డంపింగ్ యార్డ్ లో పడేసి మొక్కలు నాటినట్లుగా వాటిపై కూడా డబ్బులు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలో కుక్కల బెడద, పందుల బెడద, దోమల బెడద, చివరికి కోతులు బెడద తీవ్రమైనా రోడ్లు భయానకంగా మారినా పట్టించుకోవడంలేదన్నారు. జూన్ 2న జరిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలకు తీసుకొచ్చి మిఠాయిలకు సైతం 33 వేల రూపాయల ఖర్చు అయినట్లుగా దొంగ లెక్కలు రాశారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరున ఇచ్చే నీళ్లకు ప్రతి నెల 100 రూపాయలు చొప్పున ప్రజలకు తెలియకుండానే తీసుకొని అవినీతికి పాల్పడతా ఉన్నారని. అన్నారు. మున్సిపాలిటీలో బోర్లు చెడిపోతున్నాయని చెప్పి రిపేర్ల పేరుతో ప్రతి బడ్జెట్లో పది లక్షల పైన బిల్లులు పెట్టడం జరుగుతుందని, రోడ్ల లో మొర్రం వేస్తున్నామని చెప్పి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లుగా రికార్డులలో దొంగలెక్కలు చూపిస్తున్నారని తెలిపారు. ఎటువంటి కమిటీలు లేకుండా, ప్రతిపక్షాలతో చర్చించకుండానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని. అవినీతికి పాల్పడడం, అక్రమాలకు పాల్పడడం, దొంగ లెక్కలు సమర్పించడంలో మున్సిపాలిటీ కమిషనర్ ఆరితేరిపోయారని ఆరోపించారు. , దీంట్లో భాగస్వామి అయిన మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతిథులను ఓటుతో తరిమి పంపించెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీయూలో టీఎస్పీఎస్సీ దిష్టిబొమ్మ దహనం

గ్రూప్-1 అభ్యర్థులకు లక్ష రూపాయలు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పది ఏళ్ళు గడిచిన రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు.ఆదివారం తెలంగాణ యూనివర్సిటీలో టీఎస్పీఎస్సీ దిష్టిబొమ్మ దహనం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క గ్రూప్-1 అభ్యర్థికి లక్ష రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. . సొంత రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు ,నియామకాలు అందుతాయని అనుకుంటే కేవలం కల్వకుంట్ల వంశానికే అన్ని సాకల సౌకర్యాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రూప్ 1పరీక్ష పేపర్ లీకేజ్ వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగిందని అయినప్పటికీ తిరిగి నిర్వహించడంతో మళ్లీ విద్యార్థులు రాయడం జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు రెండవసారి గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దవ్వడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని తక్షణమే ప్రిలిమ్స్ పరీక్ష రద్దుకు ప్రభుత్వమే బాధ్యత వహించి టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి ఒక్కొక్క గ్రూప్1 అభ్యర్థికి లక్ష రూపాయలు కేటాయించి , మండలాలలో జిల్లాలలో స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కమిషన్ను ప్రక్షాళన చేసి బోర్డు చైర్మన్ జనార్దన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, రాకేష్ , గణేష్ , చిత్రబ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

నేటి నుంచి అంగన్‌వాడీల సమ్మె బాట

● సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏనుగు రాజమణి

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో సోమవారం నుండి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏనుగు రాజామణి తెలిపారు. ఈ విషయాన్ని ఆదివారం బోధన్ ఎమ్మెల్యే ఎండి షకిల్ అమీర్ సతీమణి ఫాతిమా దృష్టికి తీసుకెళ్లారు. తాము కొన్ని సంవత్సరాలుగా ఆశావర్కర్లుగా పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను తమ సమస్యలను డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని వివరించారు. ఈ మేరకు ఆయేషా బేగం సానుకూలంగా స్పందించి ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే షకీల్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం అంగన్వాడి, ఆశావర్కర్లకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

● జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతోని ఆడుకోవడం మంచిది కాదని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష రెండోసారి రద్దయి, మళ్లీ పకడ్బందీగా నిర్వహించాలని కోర్టు ప్రభుత్వానికి సూచించడంపై, గ్రూప్ -1 నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని తెలిపారు. రెండోసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. చేతగాని ప్రభుత్వం, పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అవసరమా? అని ప్రశ్నించారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారో లెక్క చూపని ప్రభుత్వం, ఏ లెక్కన తెలంగాణను పాలిస్తుందని, ప్రభుత్వం వెంటనే పకడ్బందీగా, హైకోర్టు సూచనల మేరకు గ్రూప్-1పరీక్షలు నిర్వహించి, నిరుద్యోగులకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు.

బతుకమ్మ ఆడి నిరసన



నసురుల్లాబాద్‌లో..

● 14వ రోజుకు అంగన్‌వాడీలు, ఆయాల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు మండల కేంద్రాల్లో వారు బతుకమ్మ ఆడి నిరసన చేపట్టారు.

నసురుల్లాబాద్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్, రవీందర్ డిమాండ్ చేశారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. మండల పరిధి అంగన్వాడీ టీచర్లు ఆయాలు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు రవీందర్, ఖలీల్ మాట్లాడుతూ అంగన్వాడీలతో శాఖ పరమైన విధులు, ఎన్నికల పేరిట వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయక పోవడం దారుణమన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తయ్యుబ్ బాను, గౌరీ, జమున, గంగామణి తదితరులు పాల్గొన్నారు.



పిట్లం : బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీలు, ఆయాలు



రామారెడ్డిలో..

రామారెడ్డి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కూడా అంగన్వాడి టీచర్లు, ఆయాలు 14వ రోజు సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 రోజులు పూర్తయిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ ఆడి, చెవులు మూసుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పిట్లం : అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న నేపథ్యంలో 14 రోజులుగా సమ్మె బాట పట్టిన టీచర్లు నల్ల వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆట పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాధా మాట్లాడుతూ.. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, 26 వేల రూపాయల కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ప్రమాదబీమా ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాము చేపట్టిన నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్లం, చిన్నకొడప్‌గల్ సెక్టార్ల లీడర్లు అన్నారం అనురాధ, జంగం సుమలత, కారేగాం అనురాధ, సుజాత, జగదీశ్వరి, గౌరవ్వ, పార్వతి, మంగమ్మ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రేపు మాచారెడ్డి మండలంలో పర్యటించనున్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలో సోమవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేసేందుకు రానున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం డి అజీజ్ తెలిపారు.

రెంజల్‌లో మేరా మట్టి మేరా దేశ్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో ఆదివారం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్ గ్రామంలోని ప్రతి ఇంటికి పవిత్రమైన మట్టి, బియ్యాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సాయిబాబా, సందీప్ శంకర్ యువత ఇతరులు పాల్గొన్నారు.

బాగేపల్లిలో స్వచ్ఛత ఈ సేవ ప్రారంభం



స్వచ్ఛతాహి కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ పాముల సాయిలు, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. వారి వెంట పాలకవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో బోరు మోటర్‌ను స్థానిక ఎంపిటిసి రజిత రాజేందర్ గౌడ్, సర్పంచ్ దండబోయిన సంజీవ్, ఉప సర్పంచ్ ప్రసాద్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంపీటీసీ నిధుల నుంచి కాలనీవాసుల నీటి అవసరాల కోసం బోరు మోటర్‌ను ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, కాసర్ల రాజేందర్, కడెం శ్రీకాంత్, పడిగల శ్రీనివాస్, మహిపాల్, భూపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మర్చిపోలేనివి



మేర మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో ఆదివారం నా మట్టి -నా దేశం అనే కార్యక్రమం చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో అమరవీరుల త్యాగాల గుర్తుగా స్మృతి వనం ఏర్పాటు చేయుటకు దేశం నలుమూలల నుంచి మట్టి సేకరించాలనే పిలుపుమేరకు నాగం సాయిలు ఆధ్వర్యంలో జాతీయ జెండాలు పట్టుకుని హెగ్డోలి గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి మట్టి సేకరించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలు మర్చిపోలేనివని నాగం సాయిలు పేర్కొన్నారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డికే మద్దతు

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని దేవునిగుట్ట తండా గ్రామస్తులు ఆదివారం రాబోయే ఎన్నికలలో సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఉప సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో నాయకులు పుండలీక్, తుకారాం, సుధీర్, షకీరా, తదితరులు ఐక్యమత్యంగా గ్రామస్తులతో కలిసి గ్రామస్తుల అదృష్టం మేరకు పంచాయతీ అభివృద్ధికి నిరంతరము కృషి చేసిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తమ పూర్తి మద్దతును ఏకగ్రీవ తీర్మానం చేశారు.

గాంధారి వాసికి డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-గాంధారి



డాక్టరేట్ అందుకుంటున్న సత్యం

మండల కేంద్రానికి చెందిన పెద్దబురి సత్యంకు తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఉపాధి హామీ కూలి నుండి తెలంగాణ ఉద్యమ నాయకునిగా ఉన్నత చదువుల వరకు అలుపెరుగని ప్రయాణం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక కార్యకర్తల ఉద్యోగ ఆవశ్యకత అనే అంశంపైన దాదాపు 5 సంవత్సరాలకు పరిశోధనలు చేసి తెలంగాణ యూనివర్సిటీలో సమర్పించారు. మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు పెద్దభూరి కర్రె సాయన్న, పెద్దభూరి పోషవ్వ, దంపతుల కుమారుడు పెద్దబురి సత్యం డాక్టరేట్ అందుకోవడంతో మండలంలో ప్రముఖులు సత్యంను అభినందించారు.

పాల్వంచ మండలంలో మాజీ మంత్రి పర్యటన

నవతెలంగాణ-మాచారెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి

పాల్వంచ మండలంలోని ఈసాయిపేట గ్రామంలో ఆదివారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చే హామీ పత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి గ్రామ పంచాయతీకి స్వర్గరథం అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996-97 ఎడపల్లికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు సుమారు రెండు లక్షల 5000 కొనుగోలు చేశారు. ఆదివారం 1996-97 పూర్వ విద్యార్థులు స్వర్గీయ రథాన్ని సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఎడపల్లి గ్రామంలో అత్యధిక జనాభా ఉన్నందున ఈ స్వర్గీయ రథం అన్ని కులాల వారికి వర్తించే విధంగా గ్రామపంచాయతీ అలాగే గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు మృతి చెందిన కుటుంబాలకు ఈ స్వర్గీయ రథాన్ని ఉచితంగా ఇవ్వాలని పూర్వ విద్యార్థులు, యువకులు కోరారు.. గ్రామానికి తమ వంతు సేవ చేయాలని మానవ దృక్పథంతో సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలతో ఈ స్వర్గీయ రథాన్ని కొనుగోలు చేసి ఎడపల్లి గ్రామ పెద్దలకు అందజేసినట్టు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఎడపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సహకార సంఘం అధ్యక్షులు పోల మల్యారెడ్డి, జనగాం మోహన్‌రెడ్డి, బంజ కామప్ప, శంకర్‌గౌడ్, హనుమంత్‌రెడ్డి, నాయుడు పోతన్న, సతీష్ గౌడ్, వేణుగోపాల్ గుప్తా, బంజా సంతోష్, మల్లెపూల శ్రీనివాస్, బంజ సంతోష్, వాటర్ ప్లాంట్ బాలయ్య, ఖర్జారం హనుమాన్లు, గౌస్సి, సిహెచ్.రవి, జొగ్గలి రవి, కాశి గొల్ల లక్ష్మణ్, 1996-97 10వ తరగతి పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



స్వర్గరథం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వినాయక మండపాల వద్ద అన్నదానం

● ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

వినాయక ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని పలు గణేష్ మండపాల వద్ద ఆదివారం పెద్దఎత్తున అన్నదానాలు చేపట్టారు. అలాగే ప్రత్యేక పూజలు చేశారు.

బోధన్ : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల వద్ద భక్తులు జోరుగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. సాలూరలోని ఎస్సీ కాలనీలో యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోధన్ మండలంలోని పలు గ్రామాలలో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎడపల్లి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక చవితి పండగ పర్వదినంగా మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

మద్నూర్ : మండలంలోని మేనూర్ గ్రామంలో దళితవాడలోని శ్రీ హరి ఓం యూత్ గణేష్ మండపం వద్ద పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మద్నూర్ బి.ఆర్.ఎస్.పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్, మేనూర్ యోగ శిక్షకుడు సంజీవ్, భీంరావు పటేల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో యువ సేవ యూత్ క్లబ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు అందించి గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో అన్నదానం..



మద్నూర్‌లో..

రెంజల్ : మండలంలోని బాగేపల్లి గ్రామంలో శ్రీరామాంజనేయ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ పాముల సాయిలు తెలిపారు. బోధన్ శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ అమీర్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. తమ గ్రామానికి పదివేల రూపాయల సహాయం అందించిన బోధన్ ఎమ్మెల్యే కుటుంబం ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని వారన్నారు. కార్యక్రమంలో ఆటో సాయిలుతోపాటు, గ్రామ యువత, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వీరన్నగుట్ట సార్వజని గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం..

మండలంలోని వీరన్నగుట్ట రామాలయంలో సార్వజనిక్ గణేష్ మండలి రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అన్నదానానికి కావలసిన బియ్యాన్ని అందజేయగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, కోశాధికారి మధుకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాయనర్సు, రాజాగౌడ్, సందీప్, గుంజ గంగాధర్, అంజి, చిన్ను తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో దుర్గ యూత్ వారు ఏర్పాటు చేసిన గణేష్ మండలి వద్ద దుర్గా నగర్ కాలనీ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజ నిర్వహించి గణనాథునికి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు దుర్గా యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాల మహానాడు సాలూర మండల అధ్యక్షులుగా సాలెన్ రాజేందర్

నవతెలంగాణ-బోధన్

మాలమహానాడు సాలూర మండల అధ్యక్షులుగా సాలూర గ్రామానికి చెందిన సాలెన్ రాజేందర్‌ను మండల సంఘ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో మాలమహానాడు బోధన్ డివిజన్ ముఖ్య సలహాదారులు సాలెన్ సంజీవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా షేరేభీమ్ రావు(ఖజాపూర్), ఉపాధ్యక్షులుగా బెగారి కృష్ణ (సాలంపడ్), గౌతమ్ భలేరావు (హున్సా), సంయుక్త కార్యదర్శిగా గౌతమ్ ప్రసాద్ (జాడి), గైని ప్రశాంత్ (తగెల్లి), కోశాధికారిగా సిర్సే విఠల్ (మందర్న), ముఖ్య సలహాదారుగా రాహుల్ లక్ష్మణ్ (సాలూర), గంగాధర్ సోస్ కాంబ్లే (ఖాజాపూర్), భాలేరావు హన్మంతు (హున్సా), అరులే సునీల్ (మందర్న), నీరడి ప్రకాష్ (కుమ్మన్‌పల్లి) తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, బోధన్ డివిజన్ అధ్యక్షులు మదాసు శ్రావణ్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మాచ్కురి దేవేందర్, పోతంగల్ మండల అధ్యక్షులు రాహుల్ సోస్ కాంబ్లే, సింగడే పాండు, సరిడే సాయిలు, అలోక్ భాలెరావు పాల్గొన్నారు.



సాలెన్ రాజేందర్

చంద్రబాబు అరెస్టుపై ఉధృతమవుతున్న నిరసనలు

నవతెలంగాణ-కోటగిరి

ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ స్వచ్ఛందంగా మండలంలోని ఎత్తొండ క్యాంపులో గ్రామస్తులు ఆదివారం నిరసన దీక్ష చేపట్టారు. కావాలనే జగన్‌రెడ్డి, చంద్రబాబునాయుడుని అరెస్టు చేశారని నాయకులు శివన్నారాయణ పేర్కొన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి నిరసన దీక్ష చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజేష్ కన్నా, సాంబశివరావు, నాగులు, అరుణ్ కుమార్, మండవ ఆదినారాయణరావు, పెద్ద రంగబాబు తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

మోస్రాలో పవన్ కళ్యాణ్ అభిమానుల రక్తదానం



రక్తదానం చేస్తున్న అభిమానులు

నవతెలంగాణ-వర్ని

పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మోస్రా మండల అభిమానులు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మూసుకుల శ్రీరామ్ ఆధ్వర్యంలో అభిమానులు, మండల యువత పాల్గొని 34 మంది రక్తదానం చేసినట్టు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు కోరిక మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానం, అనాథలకు అన్నదానం కార్యక్రమాలు జిల్లాలో చెప్పటినట్లు తెలిపారు. యువతకి రక్తదానం ప్రాముఖ్యత, ప్రతి యువకుడు అత్యవసర సమయాల్లో రక్తదానం చేసే విధంగా శ్రీరామ్ యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడికి పరామర్శ



బాపూరావును పరామర్శిస్తున్న రాజులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని రామలక్ష్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాపూరావు (రాజు)కు ఓపెన్ హార్ట్ సర్జరీ జరగడంతో విషయం తెలిసిన గాంధారి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎంపీటీసీ తూర్పు రాజులు రామలక్ష్మీపల్లి బాపురావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాంధారి మండలం కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా తూర్పురాజులు మాట్లాడుతూ.. కరడు గట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వారికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, బాలు, గణేష్, మధుశేఖర్, వెంకటి, రాజు, సాయిలు, సంతు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, ఆశావర్కర్లకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి



బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బోధన్ నియోజకవర్గం అంగన్వాడీ ఉపాధ్యాయులకు, అలాగే ఆశావర్కర్లకు బ్యాగులను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఈ బ్యాగులు ఎంతో ఉపయోగపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాల్లో గల గ్రామాల్లోని అంగన్వాడీ బాలబాలికలకు, అలాగే ఆశావర్కర్లకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే సతీమణి ఫాతిమా అయేషాబేగం తెలిపారు. ఎడపల్లిలో ఆదివారం రైతు వేదికలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, వడ్డేపల్లి అంగన్వాడి ఉపాధ్యాయురాలు దేవకుమారిలతో కలిసి బ్యాగులు పంపిణీ చేశారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

ర్యాలీకి తరలిన పిఎస్ఎస్ఎం నవనాథపురం కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పిఎస్ఎస్ఎమ్ నవనాథపురం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే మెగా శాఖాహార ర్యాలీకి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సల్ల గంగారెడ్డి, పి ఎస్ ఎస్ ఎమ్ నవనాథపురం కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి , విశ్రాంత పంచాయతీ అధికారి బొడ్డు దయానంద్ , అమరవాజి శ్రీనివాస్ ,చిదుర రాజు , ప్రేమ్ కుమార్, నిశాంత్, సుఖాల లక్ష్మణ్, దేవిదాస్ కిష్టయ్య పెంబర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీకి తరలివెళ్తున్న దృశ్యం

నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం (పి) గ్రామంలో ఆదివారం మొట్టడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియమించబడిన నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన పరిధిలో ఉన్నంత మేరకు మొట్టడి రెడ్డి సంఘానికి బోర్గం గ్రామంలో అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు. ఖచ్చితంగా ఓపెన్ జిమ్, ఐమాక్స్ లైటింగ్, అలాగే చిల్డ్రన్స్‌కోసం మినీ పార్కు పెద్ద పార్కును ఏర్పాటుచేస్తానన్నారు. తొందరలో ఎమ్మెల్యేతో మాట్లాడి శంకుస్థాపన చేయిస్తానని ఇక్కడి సంఘం అభివృద్ధిలో కూడా తన పాత్ర కీలకమని అన్నారు. రెడ్డి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ రమేష్ రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పసుల సాయిరెడ్డి విక్రం రెడ్డి, ఈగ శ్రీనివాస్‌రెడ్డి, చామకూర సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అభివృద్ధే మా లక్ష్యం

- అందరికి సంక్షేమ ఫలాలు అందితేనె సుభిక్షం
- ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన రామ రాజ్యం
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో
- ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త


నగరంలో ఎమ్మెల్యే సందర్శన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అభివృద్ధి మా లక్ష్యం అని, అందరికీ సంక్షేమ ఫలాలు అందితేనే సుభిక్షం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకున్నారని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన రామ రాజ్యంగా ఉందని అభివృద్ధికి పట్టం కట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరం లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెలే బిగాల భూమి పూజ చేసి ప్రారంభించారు. 47వ డివిజన్ గోల్ హనుమాన్ వద్ద కోటిరూపాయలతో, 48వ డివిజన్ పాటి గల్లీ హనుమాన్ ఆలయం వద్ద కోటి రూపాయలతో, 46వ డివిజన్ పులాంగ్ వద్ద కోటి రూపాయలతోచేపడుతున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,47వ డివిజన్ కార్పొరేటర్ బద్దురి మృదుల అరుణ్, భూపతి, 48వ డివిజన్ కార్పొరేటర్ వనిత శ్రీనివాస్, బి.ఆర్.ఎస్ నాయకులు ఎస్ ఆర్ సత్య పాల్, రేసు హనుమాండ్లు, పుంద్ర నరేష్ రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, మైనారిటీ నాయకులు నవీద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

లిబర్టీ స్టడీ సర్కిల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం నగరంలోని ఖలీల్ వాడి లో లిబర్టీ స్టడీ సర్కిల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, సుజీత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, కొండపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మ జిల్లా అధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ట్రస్మా జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకుడు చెపూర్ జయ సింహ గౌడ్ కుటుంబ సభ్యులని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ఆదివారం పరామర్శించారు. ఇటీవల జయ సింహగౌడ్ తండ్రి మృతిచెందగా బిగాల పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో స్వామి గౌడ్, సుమన్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

బీసీ ఎన్ఆర్ఐ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్ నియామకం


నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం


నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ కత్తర్ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్‌ను నియమించినట్టు అధ్యక్షులు బట్టు స్వామి, మండలం అధ్యక్షులు గోజూర్ మైపాల్ ఆదివారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ సంక్షేమ ఎన్ఆర్ఐ ఉపాధ్యక్షులు గురాయి రాజేంధర్ సూచనల మేరకు నియమించినట్టు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ఆర్ఐ అధ్యక్షులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. బిసి ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటానని, ఎల్లవేళలా బిసి సంక్షేమ సంఘం కోసం పాటుపడతానని యెయ్య శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీసీ అధ్యక్షులు బట్టు స్వామి, ఉపాధ్యక్షులు గురాయి రాజేంధర్, ఎన్ఆర్ఐ ఖతార్ మండల అధ్యక్షులు ఎలుక మరాఠీ రాము గౌడ్, రాజారామ్, సంతోష్, దుబ్బాక శ్రీనివాస్, పొదురి రాజు, పి.నవీన్, బీసీ సభ్యులు పాల్గొన్నారు.

27 చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

- ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న నాయకులు

27 చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి అని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని 34 రోజులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, మోసం చేయడంతో ఈనెల 27న చలో కలెక్టరేట్ చేపట్టినట్టు తెలిపారు. ఆదివారం నగరంలోని ఎన్ఆర్ భవన్ కోటగల్లీలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, కారోబార్లకు ప్రత్యేక హెూదా కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26న సమాన పనికి సమాన వేతనం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుని అనేకసార్లు కలిసిన మన సమస్యల పరిష్కారంలో జాప్యం జరగడంతో జేఏసీ తిరిగి ఆందోళన చేపట్టిందని అన్నారు. చలో నిజామాబాద్ కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు శివకుమార్, భారతి, దాల్మల్కి పోశెట్టి, సొప్పరి గంగాధర్, లక్ష్మన్న, సదా నంద్, లక్ష్మి చిట్టక్క, భాను, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ప్లకార్డులతో పిల్లల నిరసన

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ టీచర్ల పిల్లలు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. అంగన్వాడి టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వారి పిల్లలు పాల్గొన్నారు.

మోపాల్ :తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఆదివారం మెయిన్ రోడ్డుపై ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 13 రోజులుగా సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. తమ డిమాండ్లను అమలుచేయాలని కోరారు. ఎమ్మెల్యే తమ సమస్యలను అర్థం చేసుకొని సీఎంకు నివేదికను అందజేయాలని, తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. గ్రామాల పాలనలో తమ పాత్ర కీలకమని ఇప్పటికైనా వారు అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, రజిత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.


వేల్పూర్‌లో..


మోపాల్‌లో..


జక్రాన్‌పల్లిలో..


ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి మద్దతు..

(వేల్పూర్)ఆర్మూర్: మాకు పోషక ఆహారం కావాలి.. అంగన్వాడి సెంటర్లను తెరిపించండి... అంటూ చిన్నారులు అంగన్వాడి ఉద్యోగుల సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. వేల్పూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో చిన్నారులు నివేదిత ,అక్షర ,సాన్విక, ప్రసన్న, శ్రీనిత, అద్విత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి అధ్యక్షురాలు వసంత, స్వరూప మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 10వ తరగతి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, కనీస వేతనం 26 వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు..

ఆర్మూర్ : అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన దిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ఆదివారంతో 14వ రోజు నిరవధిక దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సమ్మెకు తన అనుచర వర్గంతో వినయ్‌రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని పెన్షన్ పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు గొంతమ్మ కోరికలు కోరట్లేదని, సమాన పనికి సమాన వేతనం టీచర్లకు 26వేలు, ఆయాలకు 18వేలు, ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పెన్షన్, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం టీచర్లకు 1500, ఆయాలకు 750, మినీ హెల్పర్లకు 1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియస్‌తో సహా చెల్లించాలని తలెఇపారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్చార్జి అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని, దీనికి సరిపడా బడ్జెట్ వెంటనే రిలీజ్ చేయాలని ఖాళీ ఉద్యోగులను భర్తీ చేయాలని ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు అంగన్వాడి కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులతో సహా పేరెంట్స్ మద్దతు తెలిపారు. ఎందుకంటే కూలి నాలి పనులు చేసుకుంటామని, తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో గుడ్లు, పాలు, అన్నం తినిపించేది ఆయాలు టీచర్లే కాబట్టి త్వరగా వీరి సమస్యలు పరిష్కారం చేయాలని పేరెంట్స్ కమిటీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, అంగన్వాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు చంద్రకళ. లక్ష్మి జగదాంబ, సునంద సులోచన ,కళ్యాణి, టీచర్లు, టీచర్లు పాల్గొన్నారు.

అంతా నా ఇష్టం

- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రజాప్రతినిధి
- అధికారంతో అమాయకులపై బెదిరింపులు
- న్యాయం చేయాలని బాధిత కుటుంబం వేడుకోలు

నవతెలంగాణ-నందిపేట్


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

అధికారముందనే అండతో తొండాకూర్‌లో ఉప సర్పంచ్ ఆగడాలకు హద్దులేకుండాపోయిందని అదే గ్రామానికి చెందిన గజ్జల సతీష్‌కు చెందిన ఆరు గుంటల భూమిని కబ్జా చేసి పంచాయతీ అనుమతి లేకుండా బోర్ వేసి ఇంటి నిర్మాణం చేపట్టడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితుడు వాపోతున్నాడు. కొన్ని నెలల కిందట అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబం పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో లేకపోవడంతో సిస్టం ఆపరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. కబ్జాచేశాడని వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకునేవారు లేరని ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు.

అసలు ఏమైంది...

డొంకేశ్వర్ మండలంలోని తొండాకూరు గ్రామంలో సర్వే నంబర్ 205/1 లో మొత్తం ఆరు గుంటల భూమి గుండంపల్లి చిన్న రాజన్న దగ్గర గజ్జెల చిన్నయ్య కొన్నేళ్ల కిందట కొనుగోలు చేశారు. గతంలోని దాని పక్కనే ఉపసర్పంచ్ మరో వ్యక్తి దగ్గర కొనుగోలు చేసిన రెండు గుంటల భూమి ఉప సర్పంచ్ మద్దుల రాజేందర్‌కి ఉంది. ఐతే ఈ భూమి ప్రధాన దారి పక్కనే ఉండడంతో ఉప సర్పంచ్ రాజేందర్ అధికారం ఉందని దానిపై కన్నేసి సుమారు 20 లక్షలు విలువ చేసే ఆరు గుంటల భూమిని కబ్జా చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని బాధితుడు అధికారులకు ఫిర్యాదు చేశాడు.


ఉపసర్పంచ్ కబ్జాచేసిన స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డులు

ఫిర్యాదులను పట్టించుకోరు...

బాధిత కుటుంబం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన మండల సర్వేయర్‌తో తమ హద్దులు చూపించాలని కోరిన అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల చుట్టూ తిరిగి తిరిగి బాధిత కుటుంబం వేసారి పోయింది. అక్రమ నిర్మాణాలను ఆపాలని బాధితుడు గజ్జల సతీష్ వేడుకొన్న ఉప సర్పంచ్ పట్టించుకోకుండా నీకు ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకో.. నీకు నచ్చింది చేసుకో అని బెదిరించాడని వాపోయాడు. కబ్జాకు పాల్పడి బోరు వేసి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టి షెడ్డులు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తానే ఇతరులకు చెప్పాల్సింది పోయి కబ్జాకు పాల్పడుతూ తన ఆధిపత్యాన్ని అమాయకులపై చెలాయిస్తున్నాడని గ్రామంలో చర్చ జరుగుతోంది.

న్యాయం చేయండి..

అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని, షెడ్డులను ఆపడానికి వెళ్తే ఉపసర్పంచ్ మద్దుల రాజేందర్ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితుడు గజ్జల సతీష్ తెలిపాడు. ఆయన ద్వారా తమ కుటుంబ సభ్యులకు ప్రాణాహాని ఉందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ భూమిని కబ్జానుంచి ఇప్పించి ఉప సర్పంచ్ మద్దుల రాజేందర్ పై చట్టరిత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధిత కుటుంబం కోరుతోంది.

లక్కీ స్కీం బాధితులను మంత్రి ఆదుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి


మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం దొనకల్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన లక్కీ స్కీం బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజా నిలయంలో ఆయనను బాధిత మహిళలు ఆదివారం కలిసి తమను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. దొనకల్ గ్రామానికి చెందిన ప్రముఖ అధికార పార్టీ నేతలు నిర్వహించిన లక్కీ స్కీంలో బాధితులకు పరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్న వారిపై మంత్రి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో సామాన్య ప్రజలను మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా ఆరోపణలు అంటూ మంత్రి పెడచెవిన పెట్టి అధికార పార్టీ నేతలకే వత్తాసుగా ఉన్నారని ఆరోపించారు. లక్కీ స్కీంతో ప్రజలను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు తక్షణమే పరిహారం అందించాలని ఆయన కోరారు. మంత్రి స్పందించకపోతే ఈ లక్కీ స్కీం లలో మంత్రి వాట కూడా ఉన్నట్లేనని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగేవరకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బాధితులు ఉన్నారు.

కేశ్‌పల్లిలో బియ్యం సేకరణ

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మేరి మట్టి మేరీ దేశ్‌లొ భాగంగా మండలంలోని కేశ్ పల్లి గ్రామంలో ఐదు ఇండ్లను సందర్శించి వారి నుండి బియ్యం సేకరించినట్టు సర్పంచ్ మహేశ్వర్ తెలిపారు. సేకరించిన బియ్యాన్ని మండల కార్యాలయానికి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం మహేశ్వర్, ఉపసర్పంచ్ మోత్కూరి భాస్కర్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు మున్నూరు గంగాధర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్లూర్ లో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, గ్రామంలో మంత్రి చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపంచాలని కోరారు. గ్రామంలో మంత్రి చేసిన అభివద్ధి పనులు వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిప్పేర అనిల్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు అవారి గంగారెడ్డి, నందగిరి శ్రీధర్, ఊట్నూరి రవి గౌడ్, సోమ దశరథ్, నాగుల ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్న తల్లిని గెంటివేసిన కుమారులు

- చేరదీసిన పోలీసులు
- అభినందించిన ప్రజలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కన్నతల్లిని ఇంటి నుంచి కుమారులు గెంటివేసిన విషయం తెలియానే నాలుగవ టౌన్ పోలీసులు స్పందించారు. స్థానిక సీఐ నరహరి కి సమాచారం అందించగా స్పందించి నగర సీఐ, నాలుగో టౌన్ పోలీసులు చేరదీశారు. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. నిజామాబాద్ పట్టణంలోని గాయత్రీ నగర్ కు చెందిన గంట్యాల లక్ష్మికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు బిడ్డలు ఉన్నారు. తండ్రి చనిపోయిన తర్వాత బీడీలు చేసి పెద్ద కొడుకు పెళ్లి చేసింది. అనంతరం తన భార్యతో ఉంటూ తల్లిని దూరం పెట్టారు. ఆ తర్వాత తల్లి చిన్న కొడుకును చిన్న బిడ్డతో ఉంది. తర్వాత చిన్న బిడ్డ పెళ్లి చెయ్యాలని నిర్ణయించుకొని తనకున్న చిన్న ఇల్లును అమ్మి చిన్న బిడ్డ పెళ్లి, చిన్న కొడుకు పెళ్లి చేసింది. అప్పటినుంచి పెద్ద బిడ్డ వద్ద ఉండేది. ఇటీవల కాలంలో పెద్ద బిడ్డ తన వద్ద ఉండొద్దని కొడుకు దగ్గర వెళ్లి ఉండమని చెప్పింది. చిన్న కొడుకు తన దగ్గర ఉన్న బంగారం ఇస్తేనే తీసుకొని పోతానని లేకుంటే వద్దని చెప్పాడు. పెద్దమనుషుల సమక్షంలో ఉన్న సొమ్ము, కొంత డబ్బు చిన్న కొడుకుకు ఇప్పించారు. కొన్ని రోజులు బాగానే చూసిన చిన్న కొడుకు ఒక తులం బంగారం తీసుకువస్తేనే నిన్ను సాదుతానని లేకుంటే ఇంట్లో ఉండవద్దని గెంటివేశాడు. దీంతో గణేష్ ఆలయంవద్దకు చేరుకుంది. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ నరహరి వెంటనే నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంజీవ్ వారి సిబ్బంది. ఏఎస్ఐ నరసింహులు, కానిస్టేబుల్ సాయన్న ఆమెకు భోజనం పెట్టి ఆశ్రయం కల్పించారు. దీనిపై నగర సీఐ నరహరిని వివరణ కోరగా సదరు వృద్ధ మహిళకు సఖి సెంటర్‌లో ఆశ్రయం కల్పించి భోజనం పెట్టించామని, వారి కొడుకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని అన్నారు. వినని యెడల వారి మీద సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టు యందు హాజరు పరుస్తామని తెలిపారు.


వృద్ధురాలిని చేరదీసిన పోలీసులు

రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- పీసీసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని పీసీసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ అన్నారు. పసుపు బోర్డు అంశంపై ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. పసుపు బోర్డు అంశం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని పసుపు రైతుల చిరకాల కోరికని అన్నారు. ఆ సెంటిమెంట్‌ని వాడుకొని హామీ ఇచ్చి గెలిచి నాలుగన్నర సంవత్సరాలుగా పసుపు బోర్డు ఏర్పాటు చేయక ఇప్పుడు మరోసారి రైతులను మోసం చేయటానికి ఎంపీ అరవింద్ సిద్ధం అయ్యాడని అన్నారు. గెలిచిన 5 రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తా అని చెప్పి మాట తప్పి రైతులను మోసం చేస్తే రైతులు ప్రతిఘటించటంతో ముందునుండి ఉన్న స్పైసెస్ కార్యాలయంను నిజామాబాద్‌కు మార్చి దీనినే పసుపు బోర్డు కంటే గొప్పది అని, మీరు అంబాసిడర్ కారు అడిగితె నేను బెంజ్ కారు లాంటిది తెచ్చానని చెప్పారన్నారు. మళ్ళీ ఇప్పుడు పసుపు బోర్డు తెస్తా అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. పసుపు బోర్డు అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం అని కేంద్ర ప్రభుత్వం ఏదైనా కొత్త సంస్థను ప్రారంభించాలి అంటే కేంద్ర మంత్రివర్గం ఆమోదం పొంది పార్లమెంట్‌లో బిల్లు రూపంలో ఆమోదం పొందాలని అన్నారు. కాని ఇటీవల జరిగిన కేంద్ర మంత్రి వర్గం సమావేశంలో పసుపు బోర్డుకు సంబందించి ఎటువంటి నిర్ణయం జరుగలేదని అన్నారు. ఇంతకు ముందు పార్లమెంట్‌లో కామర్స్ శాఖ మంత్రి కొత్త బోర్డులు మేం ఏర్పాటు చేయం అని అన్నారని గుర్తు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజెపి పార్టీ ఉనికి కోల్పోవటంతో అరవింద్ రాజకీయ ఉనికి కోసం మళ్ళీ పసుపు బోర్డు పేరు మీద రైతులను మోసం చేయటానికి చూస్తున్నారని, కేవలం మీడియాలో హెడ్ లైన్ మేనేజ్మెంట్ చేస్తున్నాడని అన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో బిజెపిని, అరవింద్‌ను రాజకీయంగా సమాధి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారం పసుపునకు 12000 మద్దతు ధర, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మందుల పోశెట్టి, బట్టు శంకర్, మీసాల రవి, హబీబ్, బాల కిషన్, పాషా, అఖిల్, అబ్దుల్ వాసి, ముస్తాక్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోల వెంకటేష్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

ఎన్నికల కోడ్ ముందే పిఆర్సిని ప్రకటించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు, 30శాతం ఇంటీరియమ్ రిలీఫ్ తో పే రివిజన్ కమిటీని ప్రకటించాలని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం నాందేవ్ వాడలోని పెన్షనర్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..జూలై 23 సంవత్సరం నుండి చట్టబద్ధంగా రాష్ట్రంలో పిఆర్సి అమల్లోకి రావాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు విడతల డీఏలను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును పటిష్ట పరిచి నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాద్రిరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు, రాధా కృష్ణ, జిల్లా కార్యదర్శి మదన్ మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్షరయాన్ బాలిక పురస్కారం అందుకున్న విద్యార్థిని

నవతెలంగాణ-ఏర్గట్ల



పురస్కారం అందుకుంటున్న వైష్ణవి

తడపాకల్ గ్రామానికి చెందిన దేగల వైష్ణవి 2022 సంవత్సరానికి గాను అక్షరయాన్ పురస్కారం అందుకున్నట్లు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. చిన్నతనం నుండి సాహిత్యంపై మక్కువ చూపి, అమ్మ సరళ, వచన శతకం, చదువు సరళ వచన శతకం,చిన్నారి కథలు పుస్తకాలు రాసి ఆవిష్కరించడంవల్ల ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి లక్ష్మీకవయిత్రులు, రచయిత్రులు పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రచారాల హోరు

- సంక్షేమపథకాలు, కాలనీలో సౌకర్యాలే అస్త్రాలు
- ఇంటిగోడలపై పార్టీ గుర్తులు వేయిస్తున్న నాయకులు



ఓ ఇంటి గోడపై పార్టీల ప్రచార రాతలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలో పార్టీల మధ్య ప్రచారహోరు జోరందుకుంది. బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్, టిడిపి, బిఎస్పీ నాయకులు కాలనీల్లో ప్రచారం చేస్తున్నారు. ఇంకొన్ని పార్టీల వారు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మరికొందరు కుల సంఘాల సమావేశాలతో ప్రచారం కొనసాగిస్తున్నారు. పరిచయాల ద్వారా మరికొందరు ప్రచారం చేపడుతున్నారు. ఏ పార్టీ నాయకునికి టికెట్ కన్ఫర్మేషన్ ఉన్నా.. లేకున్నా.. కాలనీలలో ఉన్న సమస్యలను ప్రచార సాధకాలుగా వాడుకుంటున్నారు. చాపకింద నీరులా ప్రచారం హోరెత్తిస్తున్నారు. నగరంలోని 60డివిజన్లలో మౌలిక వసతులులేని ప్రాంతాల్లో కాంగ్రెస్, బిజెపి, టిడిపి నాయకులు తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలు మీకు ఎంతవరకు అందాయని అడుగుతున్నారు. అందకపోతే కారణాలేమిటి అంటూ ప్రజల దగ్గరి నుండే సమాధానం రాబడుతున్నారు. గతంలో ప్రభుత్వాలు ఈ విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేవి అంటూ చెబుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ, అధికారులతో పనులు చక్కబెట్టే వారమని కాలనీ ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆ పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకుల వరకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారనే అంశాలను బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇంటి గోడల పైన మా పార్టీకి ఓటు వేయండి అంటూ పార్టీకి సంబంధించిన గుర్తులను చిత్రపటాలు వేయించి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మా పార్టీకి ఓటు వేసి గెలిపించండి అంటూ నినాదాలను గోడలపై రాస్తు ప్రచారం కొనసాగిస్తున్నారు.

వృద్ధులను సన్మానించిన సీఎస్ఐ సంఘం



వృద్ధులకు సన్మానం

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో వృద్ధులను పూలమాలతో సిఎస్ఐ సంఘం ఘనంగా సన్మానించింది. పాస్టర్ వంశీ క్లుప్తంగా మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గౌరవిస్తే దేవుని గౌరవించినట్టేనని అన్నారు. అనంతరం చర్చిలోని సీనియర్ సిటిజన్స్ స్త్రీలను పురుషులను పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శారా శశి ప్రకాష్ అమ్మగారు, పాస్టర్ వంశీ, ఫాస్ట రేట్ నాయకులు, స్త్రీలు, పురుషులు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

హసకొత్తూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



సన్మానం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో ప్రజలు విష జ్వరాల బారిన పడుతుండడంతో గ్రామానికి చెందిన డాక్టర్ యం. భూమరెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ ఆరోగ్య శిబిరంలో ప్రత్యేక వైద్యులు డాక్టర్ యం. భూమారెడ్డి, డాక్టర్ జలగం తిరుపతి, డాక్టర్ నాగ మోహన్ 146మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భూమారెడ్డి మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో భూమారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పుట్టిన గ్రామానికి వచ్చి అనారోగ్యంతో వున్నవారికి ఎల్లప్పుడు సేవ చేస్తున్నందుకు గ్రామస్థుల తరపున వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు సామ నవీన్, లక్మ నాగేశ్వర్, ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు, కుందేటి శ్రీనివాస్, మండపల్లి మహేందర్, నోముల రమేశ్, గడ్డం పురుషోత్తం, మోహన్ నాయక్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన చేరువయ్యేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు

- 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపించాం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ



పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వేముల

ప్రజలకు పరిపాలన చేరువయ్యేందుకు ఎమ్మెల్యేలకు క్యాంపు కార్యాలయాలని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపించామని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖామంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి 6.4 కోట్ల వ్యయం గల పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో 1.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రెసిడెన్షియల్,ఆఫీస్ లను ప్రారంభించి మంత్రి దంపతులు సతీసమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం బయట చేపట్టవలసిన పనులపై ఆర్ అండ్ బి అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మంత్రి వేముల తెలిపారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని అన్నారు. కోటి రూపాయలకు తగ్గకుండా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేశామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఎమ్మెల్యేలకు ఇట్లాంటి క్యాంపు కార్యాలయాలు లేవని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాల్లో సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఏర్పాటు చేశారన్నారు. మండల కేంద్రం లో 10.4 లక్షల రూపాయలతో నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం అదనపు గదిని మంత్రి ప్రారంభించారు.అనంతరం వన్నెల్ బి గ్రామంలో 1.50 కోట్ల తో వన్నెల్ బి నుండి ధర్మోరా బిటి రోడ్ రిన్వల్ కు శంకుస్థాపన, 2.50 కోట్లతో బాల్కొండ ఎన్‌హెచ్ 16 నుండి పడగల్ వరకు వయా వన్నెల్ (బి) బిటి రోడ్ రిన్వల్ పనుల శంకుస్థాపన, 40 లక్షలతో వన్నెల్ బి పడగల్ గ్రామాల మధ్య స్లాబ్ కల్వర్టు నిర్మాణం పనులను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,కోట పాటి నర్సింహ నాయుడు,ఆర్డీవో వినోద్,నిజామాబాద్ ఆర్ అండ్ బి ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఆర్మూర్ ఆర్డీవో వినోద్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్, ఎంపీపీ లావణ్య లింగాగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,బాల్కొండ సర్పంచ్ బుస సునీత,ఉప సర్పంచ్ షేక్ వాహబ్, వన్నెల్ బి సర్పంచ్ నాగుల పల్లి భూదేవి, ఉప సర్పంచ్ కిషన్, అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డ్ ను వెంటనే ప్రక్షాళన చేయాలి

- పీడీఎస్‌యూ
- గ్రూప్-1 రాసిన వారందరికీ ఉచిత కోచింగ్ , ఆర్థిక సహాయం అందించాలి



మాట్లాడుతున్న రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేసీఆర్ ప్రభుత్వానికి పగడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాదని, వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు సరైన గుణపాఠం చెప్తారని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టిఎస్పిఎస్సి బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూప్ 1 పరీక్షకు బయోమెట్రిక్ తీసుకోలేదనే కారణంతో హైకోర్టు రద్దు చేసిందని అన్నారు. ఇది టిఎస్పిఎస్సి బోర్డు నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని, కెసిఆర్ ప్రభుత్వం మొదటి నుంచి ఉద్యోగాల భర్తీ విషయంలో మోసపూరితమైన వైఖరితో ఉందని తెలిపారు. గ్రూప్ 1 పరీక్ష మళ్ళీ కోర్టు రద్దు చేయడం వలన నిరుద్యోగులు తీవ్రమైన మానసికమైన వేదనలో ఉన్నారని అన్నారు. గ్రూప్-1 కు సంబంధించిన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉచితంగా కోచింగ్ ఇచ్చి ఆర్థికంగా అందర్నీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మనోజ్, విజయ్ ,సునీల్, రాజు, కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ

- సమైక్య కాలనీ కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ప్రతి ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమంలో భాగంగా 17 వ ఆదివారం రోడ్ నంబర్-7లోని పిల్లల ఉద్యానవనంలో శ్రమదానం నిర్వహించారు. పిల్లల ఉద్యానవనంలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించారు. పార్కు బయట పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు శివరాజ్ కుమార్, అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ కాలనీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు కొక్కర భూమన్న, కార్యదర్శి కొంతం రాజు, ఎల్బీ కుమార్, ఎర్ర భూమయ్య, టోనా తదితరులు పాల్గొన్నారు.

సిరిపూర్ కోటను పర్యాటక కేంద్రంగా చేస్తా

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్



సిరిపూర్ కోటను సందర్శిస్తున్న ఎమ్మెల్యే

సిరిపూర్ కోటను పర్యాటక కేంద్రంగా చేస్తానని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిర్పూర్ గ్రామంలో సిరిపురం కోట సుందరీకరణ పనులకోసం నుడా నుండి 50లక్షలు నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మౌళిక వసతుల కల్పన పనులకు రూ 6.79 లక్షలు విధులతో మరమ్మత్తులు చేసిన పాఠశాల గదులను ప్రారంభించారు. అంగన్వాడి కేంద్రానికి 5లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా భవనాన్ని, బెస్త సంఘాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవర్ధన్ మాట్లాడుతూ...సిర్పూర్ గ్రామంలో గతంలో కరెంటు ఇబ్బందులు ఉంటే సబ్ స్టేషన్ రెండు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు, డెంటల్ కాలేజీ నుండి మొపాల్ వరకు డబ్బులు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది అని పేర్కొన్నారు. సిరిపూర్ కోటను పర్యాటక కేంద్రంగా దీంట్లో మినీ ఫంక్షన్ హాల్ రాబోయే రోజుల్లో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులకు కేవలం మాటలు చెప్పే నాయకులని పని చేసే నాయకులు కాదని అన్నారు. ఎలక్షన్స్ వస్తున్నాయని కొత్త బిచ్చగాళ్ళు ఇంటికి వస్తారని వారి కల్లబొల్లి మాటలు నమ్మవద్దని తెలిపారు. జిల్లా యువనాయకులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, ధర్పల్లి జడ్పిటిసి, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ సంజీవరెడ్డి ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ కోర్వ దేవేందర్ , జెడ్పిటిసి కమల నరేష్, ఎంపీపీ లతా కన్నీరం, మండల అధ్యక్షులు మోచ్చ శ్రీను, సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ సుమన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్ రావు, మోపాల్ సొసైటీ చైర్మన్ బి. ఉమాపతి రావు, బోర్గం సొసైటీ చైర్మన్ చేంద్ర శేఖర్ రెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, కంజర భూమయ్య, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ ఏఈ స్రవంతి, ఎంపీడీవో లింగం నాయక్, ఎమ్మార్వో. ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి వాసికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న కమలాకర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల్లో భాగంగా మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న కమలాకర్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం వరించింది. తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చందర్ లాల్ నాయక్ చౌహాన్, వరంగల్ జిల్లా డిసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రజా వేదిక అధ్యక్షులు శేషు చేతుల మీదుగా కమలాకర్ ను శాలువాతో సత్కరించి, మెమెంటో ప్రశంస పత్రంతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చందర్ లాల్ నాయక్‌చౌహాన్ మాట్లాడుతూ కమలాకర్ వికలాంగుడైనప్పటికీ సకలంగా ఉపాధ్యాయులతో సమానంగా తనదైన శైలిలో విద్యను బోధిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానంలోకి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని అన్నారు.విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల సమస్యలను, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. కమలాకర్‌ను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత సాధన తార్ల అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేట్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వ్యవహారం ప్రాణం మీదికు తెచ్చిందా..?

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రేమ వ్యవహారమే ఒకరి ప్రాణం మీదికు వచ్చిందా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన గణపురం తేజశ్రీ (21), మండల కేంద్రానికి చెందిన ముస్లిం అబ్బాయితో ప్రేమ పేరుతో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తేజశ్రీ కింద పడిపోయింది. దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో ఆ ముస్లిం అబ్బాయి తేజశ్రీని తన ఇంటి బయట ముందర పరుకోబెట్టాడు. ఇంటి బయట అమ్మాయిని పరుకోబెట్టిన విషయం రాత్రి 9 గంటల వరకు చూడకపోయేసరికి అమ్మాయి పరిస్థితి విషమించడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా అమ్మాయి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. జక్రాన్‌పల్లి పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ముస్లిం అబ్బాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

నలందలో రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవం పరీక్ష

నవతెలంగాణ-ఆర్మూర్



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద స్కూల్లో శనివారం ఆర్ ఎంఎం పరీక్ష నిర్వహించారు. ఒలింపియాడ్ స్కూల్, ఐఐటీ విద్యార్థులకు ఒలింపియాడ్ మాథ్స్ మహోత్సవం పరీక్ష నిర్వహించారని కరస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్ష తెలంగాణాలోని ఆర్మూర్‌లో నలంద స్కూల్ నిర్వహించారని అన్నారు. ప్రతి తరగతి నుండి పదిమంది విద్యార్థులు ఈ పరీక్ష లో పాల్గొంటారని, మాథ్స్ ,సైన్స్ లో పట్టు ఉన్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష రాయడానికి అర్హులని తెలిపారు. ఒలంపియాడ్ విద్యార్థులకు ఈ పరీక్ష వల్ల రానున్న హైస్కూల్ తరగతులకు చాలా దోహదపడతుందని అన్నారు. హై స్కూల్ విద్యార్థులకు ఈ ఐఐటి మాథ్స్ పరీక్ష వల్ల వారికి ఇంటర్మీడియట్లో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో చాలావరకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ సాగర్ సాగర్ మాట్లాడుతూ ఇట్లాంటి ఒలంపియాడ్, ఐఐటి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు వారి భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధం కావడానికి దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలో సైన్స్, మిగతా కాంపిటేటివ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఒలంపియాడ్, ఐఐటి పరీక్షల ఇంచార్జ్ టీచర్స్ అక్షయ్, ప్రవీణ్, హనుమాన్ మాట్లాడుతూ విద్యార్థులకు మ్యాస్, సైన్స్‌పై మక్కువ పెంచేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

- వెంటనే విడుదల చేయాలి
- ఆల్ ఇండియా బంజారా సెవా సంఘ్
- తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు తారాచంద్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



చంద్రబాబుతో తారాచంద్‌నాయక్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా అక్రమంగా అరెస్ట్ చేసిందని, ఇది దుర్మార్గపు చర్య అని ఆల్ ఇండియా బంజారా సెవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు తారాచంద్ నాయక్ అన్నారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిచవల్సిందేనని పేర్కొన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ చంద్రబాబును ఎలాంటి అభియోగం లేకుండా ఎఫ్ఐఆర్ లోపేరు లేకున్నా అరెస్ట్ చేయడం కక్ష సాధింపు చర్యల్లో భాగమన్నారు. అరెస్టు వార్త తమలాంటి నాయకులకు చాలా బాధ వేసిందని, చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ అనుభవం గల జాతీయ నాయకుడని ఇలాంటి నాయకుడిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల పేరు ప్రఖ్యాతులు ప్రపంచ స్థాయికి చాటిచెప్పిన మహా నాయకుడని తారాచంద్ నాయక్ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గంగాధర్ గౌడ్ అధ్వర్యంలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినయ్ అన్న నాయకత్వంలో కాంగ్రెస్‌ను బలపరచడానికి కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన యువకులు వడ్లచరన్, విక్కి గౌతమ్, మిలిటరీ రాజు, అవుసలి శ్రీకాంత్, శ్రీను తదితరులు పెద్ద ఎత్తున150కూ పైగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారాన్నరు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ దేనని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రుణపడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో పి. వినయ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ ప్రెసిడెంట్ రవి ప్రకాష్, డీసీసీ సెక్రెటరీ రాజేశ్వర్, గ్రామ అధ్యక్షులు నక్కల నవీన్, రేవంత్ రెడ్డి సైన్యం రాష్ట్ర కో ఆర్డినేటర్ తారక్ శివ కృష్ణ, ఎస్టీ సెల్ పీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.